ఆదిలాబాద్-మంచిర్యాల
సూర్య
www.suryaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
శుక్రవారం 13 డిసెంబర్ 2024 , పేజీలు 05

## కవ్వాల్ టైగర్ జోన్ పునరావాస గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్ ప్రతినిధి డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

కవ్వాల్ టైగర్ జోన్ పునరావాస గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కవ్వాల్ ఫారెస్ట్ పునరావాస గ్రామాలు రాంపూర్, మైసంపేట్ ప్రజలకు కల్పిస్తున్న వసతులు, ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.

### వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెనూ ప్రకారం

## పౌష్టికాహారం అందించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి 12 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో జిల్లాలో కొనసాగుతున్న ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెనూలో పేర్కొన్న విధంగా సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)



దీపక్ తివారి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ లతో కలిసి అన్ని ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలో కొనసాగుతున్న పాఠశాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, ప్రత్యేక అధికారులు, వార్డెన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నడుస్తున్న గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, ( మిగితా...2లో )

## వ్యాయామం, క్రీడలు మానవ జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి రోజు వ్యాయామం, క్రీడలు మానవ జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయని, క్రీడలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాలకు కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ జె.ప్రసాదో కలిసి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ









విద్యార్థులకు చదువుతో పాటు క్రీడా రంగంలో రాణించాలని, ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాలలో క్రీడల కోటాలో రిజర్వేషన్ కల్పించడం జరిగిందని తెలిపారు. క్రీడల వల్ల శారీరకంగా ధృఢంగా ఉండటంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని, నాయకత్వ లక్షణాలు అలవడుతాయని,కలిసి పని చేయడం, గెలుపు-ఓటములను సమానంగా తీసుకోవడం తెలుస్తుందని తెలిపారు. వ్యక్తిగతంగా ప్రతి రంగంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం అలవాటు అవుతుందని, ఆటలు ఆడటం వలన చదువులో ఏకాగ్రత, ఆత్మస్థైర్యం పెరుగుతుందని, ఉన్నత లక్ష్యాన్ని ఎన్నుకుని పట్టుదలతో సాధించవచ్చని తెలిపారు. మానవ జీవితంలో క్రీడలు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తాయని, ప్రతి రోజు కనీసం 30 నిమిషాలకు తగ్గకుండా వ్యాయామం చేయాలని, ఆటలు ఆడాలని, ఈ చర్యలతో దైనందిన జీవితంలో ఎన్నో ఆరోగ్యకరమైన మార్పులు కలిగిస్తాయని తెలిపారు. పిల్లలు చదువుతో పాటు క్రీడలలో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని, పిల్లలపై ఎలాంటి ఒత్తిడి లేకుండా విద్యలో రాణించేలా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. కేంద్రీయ విద్యాలయంలో వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాల సాధన దిశగా కృషి చేయాలని,విద్యార్థులు క్రీడా రంగంలో రాణించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. విద్యాలయంలో ప్రేరణ ఉత్సవ్, పుస్తకోపహార్, పర్యావరణ దినోత్సవం, అంతర్జాతీయ యోగా దినోత్సవం తదితర అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి,విద్యార్థుల ప్రగతితో పాటు సంబంధిత అంశాలపై చర్చించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పాఠశాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలి..జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్:**

రిమ్స్ ఆయుష్ శాఖ యోగ అధ్యాపకులు జిల్లాలో నిర్వహిస్తున్న ఆరోగ్య పాఠశాలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు యోగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆదేశాలమేరకు ఆదిలాబాద్ జిల్లా లో వివిధ మండలాల్లో 133 రెసిడెన్షియల్ , పాఠశాలల్లో యోగా సెషన్ల కోసం ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్. ఎస్. వాణి ఆదిలాబాద్ జిల్లాలోని మొత్తం 22 మంది యోగా శిక్షకులను నియమించినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ సూచన మేరకు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఆయుష్ ఆదిలాబాద్ పాఠశాలల సెషన్ పాఠశాల చివరి వ్యవధిలో అంటే మధ్యాహ్నం 3.45 గంటల నుండి 4.30 పిఎం వరకు యోగా నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. క్రమబద్ధముగా యోగ చెయ్యడము వలన ప్రతి ఒక్కరి యొక్క జీవనశైలి మెరుగు పడడము జరుగుతుంది మరియు ఈ క్రింది లాభాలు పొందగలరు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెరుగుతున్న పిల్లలు/విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని ఆయుష్ డిపార్ట్మెంట్ రిమ్స్ ఆదిలాబాద్ ఆసనాలు, ప్రాణాయమాలను రూపొందించిందని,ఆరోగ్య పాఠశాల కార్యక్రమం 12 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థినీ, విద్యార్థులకు యోగా శిక్షకులు యుక్తవయస్సు సమస్యలు, సక్రమంగా లేని పీరియడ్స్, రక్తహీనత, పిసిఒడి వంటి తదితర సమస్యలకు ప్రత్యేక ఆసనాలను నేర్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ రోజుల్లో విద్యార్థులు ఎక్కువ సమయం స్క్రీన్ పైనే గడిపి ప్రపంచానికి దూరమవుతున్నారని, వారి భవిష్యత్తు అధ్యయనం పై ఆసక్తిని కోల్పోతూ, విద్య పై వారి ఏకాగ్రత తగ్గుతుందన్నారు. యోగా వారి ఏకాగ్రత, ఆరోగ్యం, మెరుగుపరచడం ద్వారా వారి జీవిత చక్రాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుందని, యోగా వ్యాధుల నుండి ఉపశమనం పొందడమే కాకుండా వారి దైనందిన జీవితంలో శారీరక, మానసిక,మానసిక సంతులనాన్ని సమతుల్యం చేయడంలో కూడా సహాయ పడుతుందన్నారు. సౌకర్యవంతమైన శరీరాన్ని అభివృద్ధి చేయడం ద్వారా యోగా శారీరకంగా సహాయపడుతుంది. వారి ప్రధాన బలం, సమతుల్యత, సమన్వయాన్ని మెరుగుపరచడంలో, రోగనిరోధక శక్తి, జీర్ణక్రియ శ్రేయస్సును మెరుగుపరచడంలో సహాయ పడుతుందని అన్నారు.మనస్సు ఆలోచనలను నియంత్రించడంలో యోగ సహాయపడుతుంది, భావోద్వేగాలు సమతుల్యతతో జ్ఞాపకశక్తిని, అభిజ్ఞా నైపుణ్యాన్ని మెరుగుపరుస్తుంది మంచి నిద్ర, ఆత్మగౌరవం, వ్యక్తిత్వ వికాసానికి ఎలా సహకరించాలో యోగా సహాయపడుతుంది. ముఖ్యంగా యోగా శిక్షకులు 45 నిమిషముల సెషన్‌లో పాల్గొంటారు,ఇందులో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం వంటి తాడాసన, వృక్షాసన, త్రికోణాసనం మొదలైన వాటితో పాటు, ఎత్తు పెరుగుదలకు సహాయపడే కూర్చున్న ఆసనాలు వజ్రాసనం అజీర్ణం, మలబద్ధకం, ఆమ్లత్వం వంటి జీర్ణవ్యవస్థలో సహాయపడుతుంది. ప్రత్యేకముగా మహిళా విద్యార్థులుకు ఋతు చక్రములో వచ్చు ఒత్తిడిని తగ్గించడములో, బొడ్డు కొవ్వును తగ్గించడం మొదలైనవి భుజంగసనం, ధనుర్ ఆసనాలు వంటి ప్రవృత్తి భంగిమలు మెడ నొప్పి వెన్నునొప్పి వంటి గర్భాశయ మరియు నడుము సమస్యలకు సహాయపడతాయి, నౌకాసన, సుప్త మత్స్యేందాసన, వంటి భంగిమలు విశ్రాంతికి సహాయపడతాయి, వెన్ను కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం పొందడంలో ఒత్తిడిని కలిగిస్తాయి, సూర్యనమస్కారం బరువు తగ్గడంలో సహాయపడుతుంది, శారీరక మానసిక సమతుల్యత, హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది, హృదయ సంబంధ వ్యాధుల నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది.ప్రాణాయామ శ్వాస టెక్నిక్. అంటే శ్వాస యొక్క రిథమ్పై దృష్టి సారించడం సానుభూతి పారాసింపథెటిక్ వ్యవస్థను సక్రియం చేస్తుంది, అనులోమ విలోమ, నాడిసోదన, బభ్రికా,శ్వాసకోశ వ్యవస్థ, ఏకాగ్రతను మెరుగుపరచడంలో సహాయపడుతుందిఈ సందర్భంగా పిల్లలందరూ యోగను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండలని తెలిపారు.



# జిల్లాలో గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్-2 పరీక్షను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వాణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 14 వేల 951 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, పరీక్ష నిర్వహణ కొరకు నోడల్ అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, పోలీస్ నోడల్ అధికారిగా బెల్లంపల్లి ఏ.ఆర్. ఏ.సి.పి. సుందర్, రీజియన్ కో-ఆర్డినేటర్గా బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్రెడ్డి లను నియమించడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రానికి ముఖ్య పర్యవేక్షకులు, ఇన్విజిలేటర్లు, శాఖ అధికారులు, ఐడెంటిటీ, బయోమెట్రిక్ వెరిఫికేషన్, రూట్, జాయింట్ రూట్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ ను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది, పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని,



త్రాగునీరు, మూత్రశాలలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8:30 గంటలు, మధ్యాహ్నం 1.30 గంటల నుండి పరీక్ష కేంద్రంలోనికిఅనుమతించడం జరుగుతుందని, ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని,తదుపరి ఎవరిని అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్, ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు, పాస్ పోర్టు, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర ఒరిజినల్ ఫోటో ఐడెంటిటీ కార్డు), నలుపు, నీలం బాల్ పెన్నులు తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టికెట్పై గత 3 నెలల లోపు దిగిన ఫొటో అతికించాలని, హాల్ టికెట్ ఎ4 కాగితంపై ప్రింట్ తీసుకోవాలని, హాల్ టికెట్ సరిగా లేనట్లయితే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు తీసుకొని గెజిటెడ్ అధికారి ద్వారా అటెస్ట్ చేయించుకొని వెబ్సైట్లో ఉన్న నమూనాలో సంతకం చేసి ఇన్విజిలేటర్కు ఇవ్వవలసి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగానే వారికి కేటాయించిన పరీక్షా కేంద్రాలను నిర్ధారించుకోవాలని, పరీక్షా సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు, పేజర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యులేటర్, ఎనలాగ్/డిజిటల్ గడియారాలు, బ్లూటూత్ల లోపలికి అనుమతించబడవని తెలిపారు. హాల్టికెట్, వెరిఫికేషన్ కొరకు మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష ఓ. ఎం. ఆర్. విధానం ద్వారా జరుగుతుందని, అభ్యర్థులు హాల్ టికెట్ ప్రకారం వారికి కేటాయించిన గదులలోకి సమయానికి వెళ్లాలని తెలిపారు. ఈ నెల 15న ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-1, మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, 16వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పేపర్-3, మధ్యాహ్నం 3 గంటల వరకు సాయంత్రం 5.30 గం.ల వరకు పేపర్-4 పరీక్షలు ఉంటాయని తెలిపారు. ఉదయం పరీక్షకు మధ్యాహ్నం 12:30 గంటలు, మధ్యాహ్నం పరీక్షకు సాయంత్రం 5.30 గంటల వరకు అభ్యర్థులు పరీక్షా కేంద్రం గదిలోనే ఉండాలని, పరీక్ష రాసిన అనంతరం ఓ.ఎం.ఆర్. షీట్లను ఆయా ఇన్విజిలేటర్లకు అందించి పరీక్ష ప్రశ్నాపత్రమును తీసుకువెళ్లవచ్చని తెలిపారు. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు.

# వసతి గృహ విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

మొదటి పేజీ తరువాయి...

వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 20 శాతం పెంచిందని, విద్యార్థులకు



నాణ్యమైన పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఆహారం తయారీకి వినియోగించే సరుకులు గదులలో నిలువ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, వంట గదులు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు అందించే త్రాగునీరు, వంటలలో వినియోగించే నీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. వంట సరుకులను క్రమ పద్ధతిలో వినియోగించాలని, స్టాకు అధిక మొత్తంలో ఉండకూడదని, బియ్యం నిల్వ చేసే గదులలో బియ్యం సంచులు గోడకు ఆనుకొని ఉంచకూడదని, కొంత ఖాళీ స్థలం ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఈనెల 14వ తేదీన ప్రతి విద్యాలయంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు అందించే మెను పట్టిక ఫ్లెక్సీలను వంట గది, భోజనశాల వద్ద ప్రదర్శించాలని, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కార్యక్రమానికి ఆహ్వానించి, హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అతిథులకు నాణ్యమైన భోజన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పెంచిన డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలపై అందరికీ అవగాహన కల్పించాలని, విద్యార్థులతో తెలంగాణ సంస్కృతి పై సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని, వచ్చే 3 నెలల కాలంలో సిబ్బందికి, ఉపాధ్యాయులకు, కార్మికులకు కిచెన్, డైనింగ్, వంట సరుకుల నిర్వహణపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, షెడ్యూల్ కులాల ఉపసంచాలకులు సజీవన్, జిల్లా విద్యాధికారి ఉదయ్ బాబు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, వసతి గృహాల సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలకు సకాలంలో బియ్యాన్ని సరఫరా చేయాలి

## - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు నిర్ణీత గడువు లోగా బియ్యం ను సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయం మార్కెట్ యార్డులో గల ఎం. ఎల్. ఎస్. పాయింట్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి కేటాయించిన ప్రకారంగా పాఠశాలలు, గురుకులాలు, అంగన్వాడీలకు నిర్ణీత సమయంలో బియ్యం





సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. అనుమతిలేని వాహనాల ద్వారా సరుకులు సరఫరా చేయకూడదని, టెండర్ లో పేర్కొన్న వాహనాలను మాత్రమే వినియోగించాలని, ఇట్టి వాహనాలకు జి.పి.ఎస్. ట్యాగ్ చేయాలని తెలిపారు. పాఠశాలలకు నాణ్యత గల బియ్యంలో సరఫరా చేయాలని, బియ్యం లోడుతో వెళ్లే వాహనం దారి మధ్యలో ఎక్కడ ఆగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎం. కార్పొరేషన్ వెంకట్ నర్సింహా, తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, ఎం.ఎల్ఎస్. పాయింట్ ఇంచార్జ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల వల్ల మానసిక

## ఉల్లాసం...ఎంపీడీవో మల్లేష్

**తిర్యాణి డిసెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్**

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగపడతాయని తిర్యాణి ఎంపీడీవో వేముల మల్లేష్ అన్నారు. గురువారం రోజున సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో స్థానిక ఎస్సై మాధవ్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతకులకు బహుమతులను అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దృఢత్వానీ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు ఎందరో ఉన్నత ఉద్యోగాలను సాధించారని గుర్తు చేశారు. జిల్లాలో జరగబోయే క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తిర్యాని ఆశ్రమ పాఠశాల నుండి సైకిల్ పోలో పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన నాగేష్ అనే విద్యార్థికి జాతీయస్థాయి పోటీలలో పాల్గొనందుకు పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ హార్థిక సాయాన్ని అందించి అతని శాలువతో సన్మానించారు అనంతరం తిర్యాని పంచాయతీ కార్యదర్శుల తరపున పంచాయతీ కార్యదర్శులు నాగేష్ కు ఆర్థిక సహాయాన్ని అందించారు. తిర్యాని మండలంలో క్రీడా ప్రాంగణం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని క్రీడ ప్రాంగణం ఏర్పాటుకు అధికారులు కృషి చేయాలని తిర్యాణి కి చెందిన పీటీలు పీడీలు అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు. సీఎం కప్ ముగింపు సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఎంఈఓ అంజయ్య సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు సాంబశివరావు, పిడి లక్ష్మణ్, పిటిలు శ్రీనివాస్, సుభాష్ సుమలత వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.






# కవ్వాల్ టైగర్ జోన్ పునరావాస గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

మొదటి పేజీ తరువాయి....

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కవ్వాల్ టైగర్ జోన్ సంబంధించి పునరావాస గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు కవ్వాల్ అడవులను పరిరక్షించాలని సూచించారు. రహదారులు, నివాసాలకు విద్యుత్, త్రాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలన్నారు. వ్యవసాయం, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామ పాఠశాలలో పిల్లల భవిష్యత్తుకు భరోసాగా మంచి విద్య అందించాలన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించడానికి పరిశ్రమలు లేదా స్వయం ఉపాధి మార్గాలను ప్రోత్సహించాలన్నారు. ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ పక్కాగా అమలు చేయాలని సూచించారు. అటవీ భూముల రక్షణ, పర్యావరణం, ప్రకృతి వనరుల పునరుద్ధరణ తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె చర్చించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డిఒ రత్న కళ్యాణి, డీఎఫ్ఓ నాగిని భాను, జెడ్పి సీఈవో గోవింద్, డిపిఒ శ్రీనివాస్, ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, డిటిడిఓ అంబాజీ, ల్యాండ్ అండ్ సర్వే ఏడి సుదర్శన్, ఖానాపూర్ ఎఫ్ డి ఓ భవాని శంకర్, అటవీ శాఖ అధికారులు అరుణ్, రాజేందర్, తహసీల్దార్ సుజాత, ఎంపీడిఓ అరుణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-2 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- అభ్యర్థులు సమయపాలన పాటించాలి.
- నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు.
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.




**నిర్మల్ డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

గ్రూప్ -2 పరీక్షల నిర్వహణకు పగడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి సంబంధిత అధికారులతో ఆమె గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రూప్ 2 పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. నిర్మల్ పట్టణంలో 24 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 8080 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. డిసెంబర్ 15న ఉదయం 10:00 నుండి 12:30, వరకు మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5.30 వరకు, అలాగే 16వ తేదీన ఉదయం10:00 గంటల నుండి 12:30 వరకు, మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:30 వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. అభ్యర్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ వాచీలు వంటి వస్తువులతో రాకూడదని అన్నారు. కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో పాటు జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని కలెక్టర్ సూచించారు. కేంద్రాలలో విద్యుత్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, పొరపాట్లకు తావు లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించేలా అధికారులు అందరూ సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలపై శిక్షకులు రవికుమార్ పరీక్షల నిర్వహణపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పరీక్షల కోఆర్డినేటర్ పీజీ రెడ్డి, డిపార్ట్మెంట్ అధికారులు, గోవింద్, శ్రీనివాస్, నరసింహారెడ్డి, అంబాజీ, రమణ, కిరణ్ కుమార్, శ్రీనివాస్, సుదర్శన్, సుభాష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 పరీక్షలను ప్రశాంత వాతావరణంలో

# సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో ఈ నెల 15, 16 తేదీలలో జరగనున్న గ్రూప్-2 పరీక్షలను అధికారులు సమన్వయంతో కృషి చేసి ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ చాంబర్లో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, పరీక్షల ప్రాంతీయ సమన్వయకర్త దేవేందర్, అదనపు డి.సి.పి. రాజులతో కలిసి పరీక్షల సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సన్నాహక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరుగనున్న గ్రూప్-2 పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో పరీక్ష నిర్వహణ కొరకు 48 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి పరీక్ష కేంద్రంలో కార్యకలాపాలను సి సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, ఉదయం పరీక్షకు 9.30 గంటలకు, మధ్యాహ్నం పరీక్షకు 2.30 గంటలకు గేట్లు మూసివేయడం జరుగుతుందని, అనంతరం ఎవరిని అనుమతించకూడదని తెలిపారు. పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ లు, షూలు అనుమతించకూడదని, ఆర్.టి.సి. అధికారులు పరీక్ష సమయానికి అనుకూలంగా బస్సులు నడిపించాలని, పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, ఓ. ఆర్.ఎస్. ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలని, అత్యవసర వైద్య చికిత్స కోసం ఆశా కార్యకర్తలను నియమించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, వెలుతురు సరిపడా ఉండేలా చూడాలని, పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు జరగకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పరీక్ష సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో పరిసరాలలోని జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ బందోబస్తు నిర్వహించాలని, స్ట్రాంగ్ రూమ్ల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడంతో పాటు ప్రశ్నా పత్రాలు తరలించే సమయంలో ప్రతి వాహనానికి ఇద్దరు ఆర్మ్ పోలీస్ అధికారులను కేటాయించాలని, ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక ఎస్.ఐ., ఒక మహిళా పోలీస్ అధికారిని కేటాయించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి జిల్లాలో పరీక్షను ప్రశాంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యతతో భోజనం అందించాలి - మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య

**కాసిపేట, డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు అందించే భోజన నిర్వహణలో నాణ్యత పాటించాలని, మెనూ ప్రకారం భోజనం అందించాలని మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య సూచించారు. గురువారం కాసిపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను, తెలంగాణ మోడల్ స్కూల్ తో పాటు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా కస్తూర్బా పాఠశాలలో టీచర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ హాజరు వివరాలను డీఈవో అడిగి తెలుసుకున్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ అందరూ విధుల్లో ఉండగా, టీచర్స్ లో నలుగురు విధుల్లో ఉండగా మిగితా వారు సమ్మెలో ఉన్నట్లు సిబ్బంది డీఈవోకు తెలిపారు. లీవ్ లో ఉంటే తప్పకుండా లీవ్ లెటర్ ఉండాలని, లేదంటే చర్యలు ఉంటాయని సూచించారు. దింతో పాటు కస్తూర్బా పాఠశాలలో వంట నిర్వహణ గదులను, వంట సామాగ్రి పరిశీలించారు. ఆహార నాణ్యతను తెలుసుకున్నారు.



చెడిపోయిన పదార్థాలు ఏవీ వాడకూడదని సిబ్బందికి సూచించారు. అనంతరం మోడల్ స్కూల్ తో పాటు మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను తనిఖీ చేశారు. స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని తిని నాణ్యతను పరిశీలించారు. తప్పకుండా మెనూ ప్రకారం భోజనం అందించాలని, నాణ్యత పాటించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం పాటిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. డీఈవో వెంట ఎంఈవో ముక్తవరం వెంకటేశ్వర స్వామి ఉన్నారు.

# కాంగ్రెస్ కు విధేయుడిగా ఉన్న కార్పొరేషన్ పదవి ఇవ్వండి

- ముఖ్యమంత్రి, టీపీసీసీ కి మాజీ మున్సిపల్ చైర్మన్ వేడుకోలు



**బెల్లంపల్లి, డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**


విద్యార్థి దశ నుంచి కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా పనిచేస్తున్న తనకు త్వరలో పంపకాలు చేయనున్న ఏదో ఒకటి కార్పొరేషన్ పదవిని ఇవ్వాలని బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్, ఉమ్మడి జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మతమారి సూరిబాబు కోరారు. గురువారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 50 ఏళ్ల పైబడి నుంచి కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఎన్నో కష్టనష్టాలకోర్చి సేవలు అందిస్తున్నానని పేర్కొన్నారు. పార్టీ కోసం పని చేసే క్రమంలో గత ప్రభుత్వం తనపై ఎన్నో అక్రమ పోలీస్ కేసులు పెట్టిందన్నారు. ఓ పర్యాయం తనకు మరోసారి తన సతీమణికి మున్సిపల్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కట్టబెట్టిందని తెలిపారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో తన కన్న సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో మరెవరు లేరన్నారు. పార్టీలో కొత్తగా వచ్చిన కొందరికి పదవులు కట్టబెట్టారని తెలిపారు. తన సిన్సియారిటీని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గుర్తించి కార్పొరేషన్ పదవుల్లో తనకు ప్రాధాన్యత ఇవ్వాలని అభ్యర్థించారు. తన అభ్యర్థిత్వాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కూడా బలపరుస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి తనకు కార్పొరేషన్ పదవి కట్టబెట్టి కష్టపడి పని చేసే నాయకులకు గుర్తింపు ఇస్తుందనే నమ్మకాన్ని కాంగ్రెస్ శ్రేణులకు కల్పిస్తారని ఆయన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# రక్తదానం ప్రాణంతో సమానం

- ఎంపిటిసి ల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ కలాం

**కెరమెరి, సూర్య మేజర్ న్యూస్**

రక్తదానం ప్రాణ దానంతో సమానమని మాజీ ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ కలాం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి అయన మాట్లాడారు. ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందన్నారు. రక్తదానం చేసిన యువకులను అభినందించారు. రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన యువకులను అభినందించారు. అనంతరం రక్తదానం చేసిన యువకులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఇనుస్, దనోరా ఉప సర్పంచ్ సయ్యద్ రిజ్వాన్, అనార్ పల్లి మాజీ సర్పంచ్ రాథోడ్ శేషరావ్, సేవాలాల్ సేన మండల అధ్యక్షులు రాథోడ్ రమేష్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ పెందూర్ ఆనంద్ రావ్, తదితరులు పాల్గొన్నారు.



# కడెం మండల ప్రజలు అంబులెన్స్ ను సేవలను ఉపయోగించుకోవాలి

**కడెం,డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రికి నూతన అంబులెన్సు ఏర్పాటుకి కృషి చేసిన ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కి కాంగ్రెస్ నాయకులు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ నేతలతో కలిసి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అంబులెన్సు లేక ఎన్నో ప్రాణాలు కొల్పోయారు అని, అలాంటివి పునరావృతం కాకుండా ఉండాలని కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ని కలిసి అంబులెన్సు ఏర్పాటు చేయాలని కలిసి సమస్యని తెలిపామని, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి ప్రభుత్వ పెద్దలకి తెలిపి అంబులెన్సు ని ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అత్యవసర వేళల్లో అంబులెన్సు ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పడిగెల భూషణం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రెంకల శ్రీనివాస్ యాదవ్ , నాయకులు టి రమేష్ , సౌదాని రాజన్న, శ్రీనివాస్, దుర్గం రాజేష్, సత్యం చారి, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



# 55వ రక్షణ వారోత్సవంలో భాగంగా ఆర్కే ఓసి ని సందర్శించిన అధికారులు

**రామకృష్ణాపూర్, సూర్య మేజర్ న్యూస్.**

55 వ రక్షణ పక్షోత్సవాలలో భాగంగా సేఫ్టీ కమిటీ కన్వీనర్ ఆర్ నారాయణ రావు, జీఎం, (ఆర్ అండ్ డి) మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి.దేవేందర్,ఎస్ఓ టు జి ఎం విజయ ప్రసాద్, ఏరియ సేఫ్టీ ఆఫీసర్ ఎం.రవీందర్ రామకృష్ణాపూర్ లోని ఆర్కే ఓ సి గనిని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి రక్షణలో భాగస్వామి కావాలని రక్షణ కమిటీ కన్వీనర్ ఆర్ నారాయణ రావు, జీఎం, (ఆర్ అండ్ డి ఆర్) అన్నారు, అనంతరం మందమర్రి ఏరియ జనరల్ మేనేజర్ జి. దేవేందర్ మాట్లాడుతూ.. రక్షణ కోసం ఉద్యోగులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేసిన రక్షణ పరికరాలను పనిముట్లను వాడాలని,రక్షణతో కూడిన ఉత్పత్తి





సాధించాలని అన్నారు. అనంతరం కమ్యూనికేషన్ సెల్ మందమర్రి ఏరియ వారిచే రక్షణ జాగ్రత్తల గురించి వివరిస్తూ ఉద్యోగులకు అర్థమయ్యే రీతిలో లఘు నాటిక అందరినీ ఆకర్షించుకుంది. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, ఏ. ఎల్.ఎస్.వి సునీల్ వర్మ డీ.జీ.ఎ(ఆర్ అండ్ డి,) వి రామకృష్ణ డి.జి.ఎం ఈ అండ్ ఎం సెంట్రల్ స్టోర్స్ కార్పొరేట్, జి.లక్ష్మి రాజు ఎస్.ఎస్.ఓ జి.ఎం ఆర్ జి 1, ఏ. భాస్కరరావు అడిషనల్ మేనేజర్ ఎన్విరాన్మెంట్ కార్పొరేట్, డాక్టర్ పి.లోకనాథ్ రెడ్డి డి.వై మెడికల్ సూపరింటెండెంట్ ఆర్కే8 డిస్పెన్సరీ శ్రీరాంపూర్, శ్రీరామ్ సీనియర్ ఎమ్మెస్ ఆర్ ఆర్ టి, మందమర్రి ఏరియ, తిరుపతి హెడ్ ఓవర్ మాన్ గోదావరిఖని ఆర్ జీ.1, టి కిషన్ రెడ్డి ఎలక్ట్రికల్ ఫోర్ మెన్, శ్రావణ్ కుమార్ మెకానికల్ ఫోర్ మెన్, పాల్గొన్నారు.

## డిసెంబర్ 23న నిర్వహించే

# సింగరేణిడే ఉత్సవాల సందర్భంగా నిరసన తెలియజేయండి

**- కాంటాక్ట్ కార్మికులపట్ల సింగరేణి యాజమాన్యం వివక్షతను ఖండించండి.**

**- కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చిన సిఐటియు ప్రధాన కార్యదర్శి బి మధు, రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్**

**రామకృష్ణాపూర్, డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్.**

ఒకే కుటుంబం - ఒకే గమ్యం - ఒకే లక్ష్యం ఇది సింగరేణి నినాదం. కానీ ఆచరణలో సింగరేణిలో ఒకే కుటుంబం లేదు. అధికారుల కుటుంబం వేరు. పర్మినెంట్ కార్మికుల కుటుంబం వేరు. కాంట్రాక్టు కార్మికుల కుటుంబం వేరులాగా సింగరేణి యాజమాన్యం వ్యవహరిస్తున్నది. సింగరేణి యాజమాన్యం సింగరేణి కాంటాక్ట్ కార్మికులను బానిసలుగా,రెండవ తరగతి పౌరులుగా చూస్తూ అడుగడుగునా వివక్షత పాటిస్తున్నది అని సిఐటియు ప్రధాన కార్యదర్శి మీ మధు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కోల్ ఇండియా వేతనాలు అమలులో కార్మికులకు వారి కుటుంబసభ్యులకు వైద్య సదుపాయం కల్పనలో,క్యాంటీన్ సౌకర్యం, పండగ,జాతీయ సెలవులు అమలుల ,వృత్తి పన్ను మినహాయింపు, ఖాళీ క్వర్టర్స్ కేటాయింపులో, కేటగిరి ఆధారంగా సెమిస్కిల్డ్, స్కిల్డ్,హైలీ స్కిల్డ్ వేతనాలు చెల్లించడంలో, మైన్స్ చట్టం,కాంట్రాక్టు లేబర్ చట్టం, ఇతర చట్టాలను అమలు చేయడంలో , వేతనాలను సకాలంలో చెల్లించడంలో, పెయిడ్ హాలిడే వేతనం చెల్లింపులో, స్వీట్ పంపిణీలో, చివరికి ప్రమాదంలో మరణిస్తే 20 లక్షల నష్టపరిహారం ఇవ్వడంలో,సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వడంలో ఇలా అడుగడుగునా కాంటాక్ట్ కార్మికుల పట్ల సింగరేణి యాజమాన్యం వివక్షత పాటిస్తుంది. చట్టాలను , చట్టబద్ధ సౌకర్యాలను సైతం అమలు చేయకుండా కాంట్రాక్టు కార్మికులను శ్రమదోపిడి చేస్తున్నది అని అన్నారు. ఈ వివక్షతను విడనాడాలని కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపు,చట్టబద్ధ సౌకర్యాల అమలుకై గత అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు వినతి పత్రాలు ఇస్తున్నారు, అనేకరూపాలలో ఆందోళన , పోరాటాలు చేస్తున్నారు.కానీ సింగరేణి యాజమాన్యం కనీస స్పందన కూడా కనబరచడం లేదు. 2022 సెప్టెంబరు 26న 18 రోజుల సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పందాన్ని సైతం సింగరేణి యాజమాన్యం అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. యాజమాన్యం తను అంగీకరించిన అంశాలను సైతం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నది. తాముగెలిస్తే నెల రోజుల్లో వేతనాలు పెంచుతామని కోల్ బెల్ట్ ఏరియాలో గెలిచి, కాంగ్రేస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచింది. నేటికీ కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదలపై కనీస ప్రకటన చేయలేదు. కాంట్రాక్ట్ కార్మికుల బాధలు ఉన్నాయని సానుభూతి మాటలు చెప్పడం తప్ప, జీతాలు పెంచలేదు.మాటలతో కార్మికుల వారి కుటుంబ సభ్యుల కడుపునిండదు. ఈ సంవత్సర కాలంలో అనేకసార్లు యాజమాన్యంతో చర్చలు జరిపి, అభివృద్ధి పేరుతో కోట్లాది రూపాయలను సింగరేణి సంస్థ నుంచి తెచ్చుకున్న ఎమ్మెల్యేలు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాల పెంపుపై మాత్రం సింగరేణి యాజమాన్యంతో గాని,రాష్ట్ర ప్రభుత్వంతో కానీ ప్రకటన చేయించలేకపోయారు.మాటలు కాంట్రాక్టు కార్మికులకు - సింగరేణి డబ్బుమూటలు ప్రభుత్వానికి అన్నతీరుగా ప్రభుత్వం,యాజమాన్యం వైఖరి ఉంది. జి.ఓ నెం 22 అమలుకు అనుమతి ఇవ్వాలని 26 .9.2022న సింగరేణి యాజమాన్యం ఇంధన శాఖకు రాసిన లేఖకు ఈరోజు వరకు ఇంధన శాఖ నుంచి కాని, రాష్ట్ర ప్రభుత్వం నుండి సమాధానం ఇవ్వలేదు. సింగరేణి యాజమాన్యంతో జరుగుతున్న స్ట్రక్చరల్ సమావేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాల పెరుగుదల గురించి కాని,ఇతర సమస్యల గురించి కాని, యాజమాన్యం ఇచ్చిన హామీల అమలు గురించి కాని గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఒక్క మాట కూడా మాట్లాడకపోగా యాజమాన్యం, ప్రభుత్వ అడుగులకు మడుగులొత్తుతున్నాయి.ఈనెల 23న సింగరేణి యాజమాన్యం సింగరేణి ఆవిర్భావ (పుట్టినరోజు) వేడుకలకు సిద్ధమవుతుంది. ఘనంగా జరపాలని భారీగా నిధులను కూడా కేటాయించింది.పుట్టినరోజు వేడుకలు అంటే కుటుంబంలోని



సభ్యులందరూ ఆనందంగా హాజరుపుకోవాలి. కానీ కాంట్రాక్టు కార్మికులను పస్తులు వుంచి, వాళ్ల సమస్యలు పరిష్కరించకుండా వాటిపై ప్రకటన చేయకుండా సింగరేణి యాజమాన్యం ఉత్సవాలకు సిద్ధమవుతుంది. ఈ నేపద్యంలో సింగరేణి డే సందర్భంగా నిరసనలు తెలపడం బాధాకరమైనప్పటికీ నిరసనలకు పిలుపు ఇవ్వాల్సిన పరిస్థితిని సింగరేణి యాజమాన్యమే సృష్టించింది. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం తన వివక్షతాపూరితమైన నిర్లక్ష్యాన్ని విడనాడి కాంట్రాక్ట్ కార్మికుల యొక్క వేతనాలు పెంచాలి.ఇతర సమస్యల పరిష్కారంకై డిశంబర్ 23లోపు చోరవ చేసి కాంట్రాక్టు కార్మిక సంఘాల తోటి చర్చలు జరపాలి. సింగరేణి పుట్టినరోజు వేడుకలవేదిక నుండి జీవో నెంబర్ 22 అమలు,ఇతర సమస్యల పరిష్కారంపై స్పష్టమైన ప్రకటన చేయాలి. సింగరేణి కుటుంబంలోని కాంటాక్ట్ కార్మికులతో సహా అందరూ సంతోషంగా వేడుకలు జరుపుకునేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లేనియెడల 23వతేదిన సింగరేణి వ్యాప్తంగా జరగనున్న సింగరేణి డే లో నల్ల బ్యాడ్జీలు,నల్లజెండాలతో నిరసనలు తెలియజేయాలని సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు సింణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం) కార్మికులకు పిలుపునిస్తున్నది. సింగరేణి కాంట్రాక్టు కార్మికులందరూ తమ సమస్యల పరిష్కారం కోసం రాజకీయాలు, సంఘాలకు అతీతంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ గొంతును విప్పాలని తమ నిరసన యాజమాన్యానికి, రాష్ట్ర ప్రభత్వానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు తరఫున ప్రధాన కార్యదర్శి బి మధు, రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ పత్రిక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు.

## నిర్మల్ నూతన ఏఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన మండల నాయకులు

**సోన్, డిసెంబర్ 12 సూర్య మేజర్ న్యూస్:**


నిర్మల్ జిల్లా నూతన ఏ ఎస్ పి గా నియమితులైన ఉపేందర్ రెడ్డి ని గురువారం మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. నిర్మల్ జిల్లా ట్రస్మా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మారజీవన్ రెడ్డి లు ఏ ఎస్ పి ఉపేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో ఇదివరకు డి ఎస్ పి గా 4



సంవత్సరాలు సేవలందించిన అనుభవం , ఆ సమయంలో ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను తీరుస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ ఉపేందర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడుతూ మరలా నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీగా కూడా తమ సేవలందించాలని కోరుకుంటున్నట్టు తెలియజేసారు . వీరితోపాటు మ్యాక ప్రేమ్ కుమార్ ఉన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన చిన్నారి

**భైంసా రూరల్,డిసెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**



భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ సుభద్ర నిలయం పులేనగర్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న భైంసా మండలం మాటేగాం గ్రామానికి చెందిన సట్ల వర్ణప్రియ తన పుట్టినరోజు సందర్భంగా ఎటువంటి హంగు ఆర్భాటాలు,డబ్బులు వృధా చేయకుండా పాఠశాలలో పండ్ల మొక్కలను నాటి అందరికీ ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థి తన పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కీర్తి,రమ్య,మీనా, పాఠశాల పిఆర్ఓ రాథోడ్ శ్రీలాల్ తదితరులు ఉన్నారు.

## ఆలయానికి ఇన్వెటర్ అందజేత

**భైంసా రూరల్,డిసెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**



భైంసా మండలం చింతల్ బోరి గ్రామంలో గల శ్రీ రాజరాజేశ్వర దేవాలయానికి రూ.24 వేల విలువ చేసే సోలార్ పవర్ ఇన్వెటర్ ను అదే గ్రామానికి చెందిన బోస్లే పోతాజి పటేల్ గురువారం విరాళంగా అందించారు.ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యశ్వంతరావు అంబేద్కర్ జయంతి

**వాంకిడి డిసెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో బిఆర్ఆర్ అంబేద్కర్ కుమారుడు యశ్వంత్ రావు అంబేద్కర్ 112వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ మాట్లాడుతూ 1912 లో జన్మించిన ఆయన దేశంలోని దళితుల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, అంబేద్కర్ వారసత్వాన్ని, ఆశయాలను కొనసాగిస్తూ భారతీయ బౌద్ధ మహాసభ జాతీయ అధ్యక్షులుగా కొనసాగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సమాజ్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, నాయకులు శ్యామ్ రావు, రోషన్, ప్రతాప్, దుర్గం ప్రశాంత్, అరుణ్ ,రమేష్ ,శివాజీతదితరులు పాల్గొన్నారు.



## క్రికెట్ అకాడమీ ఏర్పాటుతో క్రీడాకారుల్లో కొత్త ఆశలు
### - నేడు బెల్లంపల్లిలో క్రికెట్ అకాడమీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం

**బెల్లంపల్లి, డిసెంబర్ 12, సూర్య మేయర్ న్యూస్:**

క్రికెట్ అకాడమీ ఏర్పాటుతో క్రీడాకారుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం రోజున మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీని స్థానిక శాసన సభ్యులు గడ్డం వినోద్ ప్రారంభించానున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఈ అకాడమీని ఏర్పాటు చేస్తున్నారు. కొంత కాలంగా క్రికెట్ క్రీడాకారులకు సరైన శిక్షణ లభించడం లేదన్న కారణంగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు పైడిమల్ల నర్సింగ్, అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్, గౌతమ్, రాజేష్ గౌడ్, రాజేష్ అహోరాత్రులు కష్టపడి ఈ అకాడమీ ఏర్పాటులో సఫలీకృతం అయ్యారు. సబ్ జూనియర్ స్థాయి నుండి సీనియర్ స్థాయి వరకు ఈ అకాడమీలో శిక్షణ ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేశారు. నిపుణులైన శిక్షకులతో ఔత్సాహిక క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్ర, దేశ స్థాయిలో మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అకాడమీ నిర్వాహకులు తెలిపారు.




## బెల్లంపల్లిలో జనహిత అన్నపూర్ణ 300వ సారి అన్నదాన కార్యక్రమం
### - అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పది బెల్లంపల్లి అడివో హరికృష్ణ

**బెల్లంపల్లి, డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 300వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చేందుకు నిర్విరామంగా అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్న జనహిత సేవా సమితి సభ్యులు వారికి సహకరిస్తున్న అన్నదాతలని అభినందించారు. అన్నదాన కార్యక్రమం నిర్విరామంగా కొనసాగేందుకు సహకారం అందిస్తున్న వంట మాస్టర్ నిచ్చకోల గురుస్వామి ని శాలువతో సత్కరించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ రోజు 300 వ సారి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అతి తక్కువ సమయంలో సుమారు 20 లక్షల కి పైగా వ్యయంతో 300 సార్లు అన్నదాన కార్యక్రమలు నిర్వహించి కొన్ని వేల మంది నిరుపేదలు, బాటసారులు, యాచకులు, చిరు వ్యాపారులు, రోజు వారి కూలీల ఆకలి తీర్చేందుకు సకరించిన జనహిత అన్నపూర్ణ శాశ్వత అన్నదాతలు, అన్నదాతలు, సభ్యులు మీడియా మిత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, శ్రేయోభిలాషులు, ప్రజలు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భగవద్గీత మనిషి జీవితానికి దిక్సూచి

**బోథ్, డిసెంబర్ 11,సూర్య మేజర్ న్యూస్**

స్థానిక బోథ్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గీతా జయంతి వేడుకలను ఘనముగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండ రాజేంద్ర గౌడ్ బుధవారం భగవద్గీత పుట్టినరోజు అని, భగవద్గీత హిందువులకు పవిత్రమైన గ్రంథము అని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపేది భగవద్గీత అని, భగవద్గీత ప్రతి ఒక్కరికి రూట్ మ్యాప్, ప్రేరణ, దిశా నిర్దేశం చేసే బుక్ అని విద్యార్థులకు తెలియజేశారు విద్యార్థులు ప్రతి ఒక్కరు శ్లోకాలు నేర్చుకోవాలని, వాటి వల్ల బుద్ధి ,ప్రేమ ,క్రమశిక్షణ, బలం, సమైక్యత పెరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రేస్ యువజన నాయకులకు ఘన సన్మానం

**నార్నూర్ ,డిసెంబర్ 12 మేజర్ సూర్య**

కాంగ్రెస్ పార్టీ యువజన ఆసిఫాబాద్ అసెంబ్లీ ఉపా అధ్యక్షుడు షేక్ నసిర్, నార్నూర్ మండలం అధ్యక్షులుగా నియామకమయ్యారు. నూతనంగా నియామక అయిన సందర్భంగా గురువారం నార్నూర్ మండల కేంద్రంలో ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్ సుగుణక్క పాటు స్థానిక నాయకులు శాలువాతో సన్మానించి స్వీటు తినిపించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ పార్టీలో పని చేసేవారికి గుర్తింపు ఉంటుందని పదవులు కూడా దక్కుతాయని ప్రతి ఒక్కరికి పని చేసే నాయకునికి కార్యకర్తలకు ఓపిక ఉండాలని ఆయన కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 1000 కిలోమీటర్లు దాటినా శబరిమల అయ్యప్ప స్వాముల పాదయాత్ర

**కడెం,డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని అయ్యప్ప స్వాములు నవంబర్ నెలలో మొదలుపెట్టిన శబరిమల అయ్యప్పల పాదయాత్ర ఈరోజుకు నెలరోజులు గడుస్తున్నది . నెల రోజులలో అయ్యప్ప స్వాములు పాదయాత్ర 1000 కిలోమీటర్లు దాటింది, ఈ పాదయాత్రలో కడెం మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన,మాదాస్ హరీష్, మిట్టపల్లి అనుదీప్,పాదయాత్ర చేస్తున్నారు. ఈ పాదయాత్రలో బంగాళాఖాత అల్పపీడనంతో తీవ్ర వర్షాలు కురుస్తున్నప్పటికీ వర్షాన్ని లెక్కచేయకుండా మహా పాదయాత్రను కొనసాగిస్తున్నారు.

## కొలాం సంగం ఆరోపణలు అర్ధ రహితం

**చింతలమానేపల్లి, డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

ఆదివాసి కొలవార్ తెగ కోలామ్ సంఘ నాయకులు కొలవార్లు ఎస్టీలు కాదని దుష్ప్రచారం చేయడం అర్ధరహితమని కొలవార్ సేవా సంఘం మండల అధ్యకుడు గట్లె శంకర్ చింతలమానేపల్లి మండల కేంద్రంలోనీ కొమరంభీం విగ్రహం వద్ద ఛలో బెజ్జూర్ ఆదివాసీ కొలవార్ హక్కుల ఆత్మగౌరవ సభ పోస్టర్లు గురువారం విడుదల చేస్తూ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కొలవార్ తెగా కు చెందిన మేము రాజ్యాంగ బద్ధంగా ఐఎస్టి జాబితాలో 1950 సంవత్సరం నుండి నేటి వరకు ఎస్టీ హెరీదాలోనే ఆదివాసి తెగలలో అత్యంత వెనుకబడిన తేగగా జీవిస్తున్నామన్నారు. 2003 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం తమను మన్నే వార్లకు బదులుగా కోలవార్లుగా పార్లమెంటులో చట్ట సవరణ చేయడం జరిగిందన్నారు. మా తెగ అయినటువంటి కొలవార్ చైతన్యాన్ని ఐకమత్యాన్ని ఓర్వలేని కోలాం సంఘ నాయకులు వారి వ్యక్తిగత స్వార్ధ ప్రయోజనం కోసం మమ్ములను అవమానపరిచి కించపరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కొలవార్ తెగకు సంబంధించిన పథకాలు గాని, అభివృద్ధిలో గాని అడ్డుకుంటే సహించేది లేదన్నారు. కొలం తెగను ఎస్ టి ఆదివాసి జాబితా నుండి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బెజ్జూరు మండలంలో జరగబోయే ఆదివాసీ కొలవార్ హక్కుల ఆత్మగౌరవ సభ కు ఆదివాసీ కొలవార్ ప్రజలు పెద్ద ఎత్తున తల్లి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొలవార్ సేవా సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల ప్రసాద్ ,ప్రధాన కార్యదర్శి ఎడ్ల వెంకన్న,గ్రామ అధ్యక్షుడు పూజారి కిష్టయ్య,యువజన కమిటీ అధ్యక్షులు మేకల పనెందర్ ,సంఘా నాయకులు,మిషల భవగన్,ఎడ్ల ఇస్తారి తదితరులు పాల్గొన్నారు .

## రిటైర్ కార్మికులకు మెడికల్ కార్డు పొందేందుకు మరొక అవకాశం
### - సిపిఆర్ఎంఎస్ (ఎన్ఐ) బోర్డు సమావేశంలో నిర్ణయం.

**బెల్లంపల్లి, డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

బొగ్గుగని కార్మికులు రిటైర్ అయిన తర్వాత వైద్య సౌకర్యం కోసం ఇస్తున్న మెడికల్ కార్డు పొందడానికి మరొక్క అవకాశం కల్పిస్తూ కాంట్రిబ్యూటరీ పోస్ట్ రిటైర్మెంట్ మెడికల్ స్కీం (ఎన్.ఈ.) సమావేశంలో నిర్ణయం జరిగింది. రాయపూర్ లో జరిగిన ఆరవ బోర్డు సమావేశంలో దీనితోపాటు మరో 12 అంశాలపై చర్చ జరిగింది. అందులో ముఖ్యంగా ఇంతవరకు మెడికల్ కార్డు పొందని రిటైర్ అయిన బొగ్గు గని కార్మికులు మెడికల్ కార్డు పొందుటకు మరొక అవకాశాన్ని 31.03.2025 వరకు 60 వేల రూపాయల కాంట్రిబ్యూషన్ తో ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే మెడికల్ కార్డు ఉన్న సభ్యులు రీ-ఇంబర్స్ మెంట్ క్రింద పెట్టుకున్న బిల్లులను 45 రోజులలోపు చెల్లించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ స్కీములో కలిగి ఉన్న సభ్యులు ఎవరైనా, ఈ స్కీము నుండి వైదొలగాలనుకుంటే వారికి కొన్ని షరతులతో అవకాశాన్ని ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ స్కీములో సభ్యులుగా ఉన్నవారు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించుటకు ప్రస్తుతం ఉన్న పద్ధతులతో పాటు ఈమెయిల్ ద్వారా కూడా అంగీకరించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో కోల్ ఇండియా దాని అనుబంధ బొగ్గు కంపెనీల నుండి ఐదుగురు ప్రతినిధులు పాల్గొనగా, నాలుగు జాతీయ కార్మిక సంఘాలైన బి.ఎం.ఎస్, హెచ్ఎంఎస్, ఏఐటీయూసీ, సిఐటియుల నుండి ఒక్కొక్కరు పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 యూనియన్ కార్మికుల పక్షపాతి-యూనియన్ నాయకులు

**మంచిర్యాల టౌన్,డిసెంబర్ 12,సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ హైదరాబాద్ మింట్ కాంపౌండ్‌లోని తెరావికాస యూనియన్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం లో సీనియర్ అడిషనల్ సెక్రటరీ గోపాల్ రావు ఆధ్వర్యంలో మంచిర్యాల్ సర్కిల్ సెకరెటరీ ముష్క నరసయ్య,సర్కిల్ ట్రెజరర్ సుధాకర్ మంచిర్యాల డివిజన్ ప్రెసిడెంట్ కొదురుపాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో 327 యూనియన్ నుండి కొంక శ్రీనివాస్,ఎస్ ఎల్ ఐ సి లక్ష్మణ్, ఎల్ ఐ బి దామోదర రాజు ఎల్ఐ హెచ్ -58 యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ హెచ్ -58 ప్రతి కార్మికుల పట్ల ఉందన్న నమ్మకంతో ప్రతి కార్మికుని శ్రేయస్సు కోరుతుందని గ్రహించి 327 యూనియన్ నుండి తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్-58 యూనియన్ లో చేరారు అని అన్నారు. తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం యూనియన్ కార్మికుల శ్రేయస్సు కోరుతున్న యూనియన్ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై టిఆర్వికె ఎస్ హెచ్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ -58 యూనియన్ కార్మికుల పక్షపాతి అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం హెచ్ -58 స్టేట్ గౌరవ అధ్యక్షులు కోడూరు ప్రకాష్, స్టేట్ జనరల్ సెక్రెటరీ గుండ్ల రమేష్, స్టేట్ ప్రెసిడెంట్ జాన్సన్, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కరెంటు రావు, పాల్గొన్నారు

## కూతురును భార్య తనకు చూపించడం లేదంటూ భర్త ఆత్మహత్య యత్నం

**బెల్లంపల్లి, డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

కట్టుకున్న భార్య రెండేళ్లుగా తనకు కూతురును చూపించడం లేదంటూ ఓ భర్త హెయిర్ డ్రై సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ ఆవరణలో చోటు చేసుకుంది. గమనించిన పోలీసులు సుమిత్ చంద్ర ను బెల్లంపల్లి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బెల్లంపల్లి పట్టణంలోని బూడిదిగడ్డ బస్తికి చెందిన వెంగళ శిరీష అనే యువతిని టేకుల బస్తికి చెందిన బొల్లి సుమిత్ చంద్ర 2021 నవంబర్ 30న ప్రేమవివాహం చేసుకున్నాడు. కూతురు పుట్టిన తర్వాత ఇద్దరి మధ్య గొడవలు జరుగుతుండటంతో ఈ విషయం పై భార్య గత ఏడాది బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కాగా కేసు నమోదు కావడంతో బెల్లంపల్లిలో కోర్టు వాయిదా ఉండటంతో సుమిత్ చంద్ర,అతని భార్య శిరీష లు కోర్టుకు హాజరై వెళ్లి పోయారు. సుమిత్ చంద్ర ఏఎంసీ ఏరియా వద్దకు వెళ్లి తనకు కూతురును ఎందుకు చూపించడం లేదంటూ భార్యను మందలించాడు. భార్య సమీపంలో ఉన్న తాళ్లగురిజాల పోలీసు స్టేషన్ కు వెళ్లి తనను భర్త సుమిత్ చంద్ర కొట్టడానికి వచ్చాడని తెలపడంతో పోలీసులు అతన్ని మందలించడంతో సుమిత్ చంద్ర హెయిర్ డ్రై సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. పోలీసులు విచారణ చేపట్టారు.

## బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని వినతి

**శ్రీరాంపూర్, డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఆర్కే-6 ఏరియా కొత్త రోడ్ లో బస్ షెల్టర్ లేక




ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం గోదావరిఖని నుంచి బెల్లంపల్లి కి ప్రయాణికులు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తుంటారు. బస్ షెల్టర్ లేకపోవడంతో ఎండకు ఎండుతూ.వానకు తడుస్తూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐ ఎన్టియుసి బ్రాంచ్ అసిస్టెంట్ సెక్రెటరీ బొడ్డు ప్రభాకర్ బుధవారం సాయంత్రం బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సూర్యనారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంకట మొగిలి, ఉషన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రమేష్

**కాసిపేట,డిసెంబర్ 12, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ఆల్ ఇండియా బీసి, ఎస్సీ, ఎస్టి,మైనార్టీ సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా కాసిపేట మండలం దేవాపూర్ కు చెందిన అట్కపురం రమేష్ నియామకమయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయాభాస్కర్ నియామక పత్రాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర బీసీ, ఎస్సి,ఎస్టీ,మైనార్టీ ప్రజలకు సేవ చేస్తానని ఆయన తెలిపారు.

